# పాతకథే

వాసిరెడ్డి సీతాదేవి

రేఖ, రమేశ్ ప్రేమించుకున్నారు. ఇద్దరి పేర్లూ అందంగా వున్నాయ్. ఇద్దరూ అందమైన వాళ్ళు. ఒకే కాలేజీలో చదువుతున్నారు. మరి ప్రేమించుకోక ఏం చేస్తారు? ఇదేం కొత్త విషయమా? కాదు - పాత కథే! 'ప్రేమ'-అరిగిపోయి తుప్పుపట్టిన రికార్డులోని మాటే!

నువ్వు కొత్తగా చెప్పేదేమిటి అంటున్నారు కదూ? అవును! నేను కొత్త విషయం చెప్పడంలేదు. పాత కథే చెప్తున్నాను. ఎందుకంటారా?

ప్రేమ కథలు ఎన్నిసార్లు చెప్పినా కొత్తగానే వింటారు కనకనే చెప్తున్నాను. చెప్పిందే చెప్పినా ఆసక్తిగా వూపిరి బిగబట్టి ఆవురావురుమంటూ చదువుతారు కనకనే చెప్తున్నాను.

"యుగయుగాలుగా పూలు వికసిస్తున్నాయ్. గులాబి పువ్వుల్ని ఎన్నోసార్లు చూసి వుంటాం. అయినా మన వాకిట్లో గులాబి మొక్క పూసిన పువ్వును కొత్తగా, ఆనందంగా, ఎన్నడూ చూడనట్టే ఆసక్తిగా చూస్తాం. అది కూడా ఆ పువ్వును ఉపేక్షించదు. మారుతూ ఆ సుగంధాన్ని దశదిశలా వ్యాపింపచేస్తుంది. అలాగే పాత మాటలు కొత్త భావాన్ని వ్యక్తం చేసినప్పుడు కొత్తగా విన్పిస్తాయి. 'ప్రేమ' అనే శబ్దం పాతదే కావచ్చు. కాని ఆ శబ్దం ఉచ్చరించే ప్రతి వ్యక్తి పెదవుల మీదా కొత్తదనాన్ని పుణికి పుచ్చుకుంటుంది. ప్రతి వ్యక్తి హృదయంలో కొత్త అనుభూతిని కలిగిస్తుంది. అందుకే ప్రేమ నిత్యనూతనమైంది." అని ప్రేమ కథలు వినేవారూ, చెప్పేవారూ అంటూ వుంటారు.

అందుకే నేనూ పాత కథనే కొత్తగా చెప్తున్నాను.

పాత ప్రేమ కథే రేఖా, రమేశ్‌ల మధ్య కొత్త కథగా ప్రారంభం అయింది.

రేఖ చక్కగా అలంకరించుకొని కాలేజీకి వస్తుంది.

'బాపూ' వేసిన ముఖచిత్రంతో వెలువడిన దీపావళి స్పెషల్ మాసపత్రికలా ఆమె కాలేజీ విద్యార్థుల్ని ఆకర్షిస్తుంది.

ఆమె నడక చూస్తుంటే విద్యార్థులకు వకొంత కథ చదువుతున్నట్టు అద్భుతమైన అనుభూతి (థ్రిల్లింగ్) కలుగుతుంది.

ఆమె కళ్ళల్లో కలలు కదిలిపోతుంటాయి.

ఆమె మనసులో మధువు వుంది.

ఆమె హృదయంలో ఆ మధువును ఎవరి సిల్లోనైనా పొయ్యాలనే ఆరాటం వుంది.

ఆమె నవ్వితే ఇంద్రధనస్సులు విరగకాస్తాయి.

ఆమె మాట్లాడితే ఉర్దూ కవిత్వం వింటున్నట్టు అన్పిస్తుంది.

కాలేజీ మాగజైన్‌లో ఒక విద్యార్థి ప్రేమ కవిత్వం రాశాడు. అందరూ ఆ కవిత్వం అతను రేఖను గురించే రాశాడన్నారు.

మరో విద్యార్థి ప్రేమ కథ రాశాడు. ఆ కథలోని హీరోయిన్ రేఖే అన్నారు అందరూ.

అటువంటి రేఖకోసం ఎందరో విద్యార్థులు తమ హృదయాలను పారేసుకున్నారు. అందులో ఆశ్చర్యపడేది ఏమీ లేదు.

హృదయాలు పారేసుకున్నవాళ్ళలో రమేశ్ కూడా వున్నాడు.

రమేశ్ అదృష్టవంతుడు. అందుకే అతని హృదయం కిందపడి ముక్కలైపోకుండా అపురూపంగా అందిపుచ్చుకుంది రేఖ.

దాంతో సరికొత్త ప్రేమ కథ ప్రారంభం అయింది.

రెండు కళ్ళు నాలుగైనాయి. (చార్ ఆంఖేం హాయి!)

చూపులు ఊసులు చెప్పుకున్నాయి.

చిరునవ్వులు పలకరించుకున్నాయి.

పుస్తకాల మార్పిడి జరిగింది.

ఆ పుస్తకాలు ఒకరి ప్రేమ లేఖలు మరొకరికి గుప్తంగా, భద్రంగా అందించాయి.

మనసులు మార్గాన్ని అన్వేషించాయ్.

అభిలాషలు ఆ మార్గంలో పూలు జల్లాయ్. పూల మధ్య లోకం అమర్చిన ముళ్ళు వాళ్ళకు కన్పించలేదు. కథ వయ్యారంగా ముందుకు నడిచింది.

సినిమాలూ-బీచి షికార్లూ-ప్రేమ సంభాషణలతో కథ వేగాన్ని పుంజుకుంది.

కొత్త శైలిలో పాత కథ కొంత దూరం ఉత్సాహంగా నడిచింది.

సగంవరకు సాఫీగా, తారురోడ్డుమీద ఇంపాలా కారులా నడిచిన కథ కుంటటం ప్రారంభించింది.

ఇంతవరకు అన్ని ప్రేమ కథలూ ఒకటిగానే వుంటాయ్. ఆ కథల ముగింపులే వేరువేరుగా వుంటాయ్!

రేఖ కూడా ముగింపు గురించిన ఆలోచనలో పడింది. దాంతో కథ ముందుకు కదలనని మొండికేసింది.

ఒక రోజు రేఖ రమేశ్‌ను అడిగేసింది. "ఎంతకాలం ఇలా?" అని.

రమేశ్ రేఖ ముఖంలోకి ప్రశ్నార్థకంగా చూశాడు.

"ఏమిటి అలా చూస్తావ్? మన పెళ్ళి విషయం మీ నాన్నతో చెప్పావా?" అడిగింది రేఖ.

రమేశ్ ఆలోచనలో పడ్డాడు.

"ఏమిటి మాట్లాడవ్?" రెట్టించింది రేఖ.

"మా నాన్న అంటే నాకు భయం. రోజూ అడగాలనుకుంటూనేవున్నాను. కాని ధైర్యం చాలడంలేదు."

"మరి ఎలా?"

రమేశ్ ఆలోచనలో పడ్డాడు. రేఖ రమేశ్ ముఖంలోకి చూస్తూ వుండిపోయింది.

"మీ నాన్నను వచ్చి మా నాన్నతో మాట్లాడమని చెప్పు." అన్నాడు రమేశ్.

"నాకు సిగ్గు బాబూ! మా నాన్నతో ఎలా చెప్పడం?" బోలెడంత సిగ్గు ముంచుకొచ్చేసింది రేఖకు.

"మీ అమ్మతో చెప్పి చెప్పించు!" అన్నాడు రమేశ్.

రమేశ్ సలహా బాగానే వుందనిపించింది

…… …… …… …… ……

ఆ రాత్రి రేఖ తల్లితో చెప్పింది.

అంత గొప్పింటి పిల్లవాడు తన కూతుర్ని ప్రేమిస్తున్నాడని విని ఆ తల్లి ఆనందంతో ఉక్కిరిబిక్కిరి అయిపోయింది. తన బిడ్డ అదృష్టానికి మురిసిపోయింది. మురిపెంగా కూతురి తల నిమిరింది.

భోజనాలదగ్గిర రేఖ తల్లి, తండ్రితో చెప్పేసింది. తెల్లవారే వెళ్ళి రమేశ్ తండ్రితో మాట్లాడమని కూడా చెప్పింది.

రేఖ తండ్రి కళ్ళు పెద్దవి చేసి 'వి తల్లీ కూతుళ్ళను మార్చి మార్చి చూశాడు

నోటి దగ్గిరకు వెళ్ళబోతున్న చెయ్యి మధ్యలోనే ఆగిపోయింది.

"ఏమిటి అలా చూస్తారు?" ి తల్లి రాంసుబ్బమ్మ అన్నది.

గోపాలరావు కొడుకు తన కూతుర్ని ప్రేమిస్తున్నాడా? తను అకౌంటెం గా పని చేసే కంపెనీ మేనేజర్ కొడుకు తన కూతుర్ని పెళ్ళి చేసుకుంటానన్నాడా? త వెళ్ళి గోపాలరావుతో "నా కూతురూ, మీ ొడుకూ ప్రేమించుకుంటున్నారు. ఆలస్యం ఎందుకు ముహూర్తాలు పెట్టించండి" అని అ గాలా?

"ఏమిటి ఆలోచిస్తున్నారు?"

భార్య ముఖంలోకి వెర్రివాడిలా చూశాడు శేషయ్య.

"మీ ఇద్దరికీ పిచ్చి పట్టిందా?" న్నాడు.

రేఖ తలెత్తి తండ్రి ముఖంలోకి ాసింది.

"ఆ అబ్బాయి మన అమ్మాయి ప్రేమిస్తున్నాడట. అమ్మాయిని తప్ప ఎవర్నీ చేసుకోనంటున్నాడట." అన్నది త .

"ఎవరితో అంటున్నాడట?" న్నాడు శేషయ్య.

"ఇంకెవరితో మన అమ్మాయితో?"

"ఆ మాటే వాళ్ళ నాన్నతో అన ్చగా?"

"వాళ్ళ నాన్నంటే రమేశ్‌కు భయం. విన్నే అడగమని చెప్పమన్నాడు. తల వంచుకుని అన్నది రేఖ.

"మన అంతస్థేమిటి? వాళ్ళ అం స్థేమిటి? నేను మాత్రం ఎలా అడగగలను?"

"ప్రేమకు అంతస్థులు తెలియవు న్నా!" సినిమా డైలాగ్ విసిరేసింది రేఖ.

శేషయ్య కూతురు ముఖంలో ఆశ్చర్యంగా చూశాడు.

శేషయ్య పెద్ద కూతురు రేఖ. ఆ తర్వాత వాళ్ళు ముగ్గురూ మగపిల్లలే. చి న్నాళ్ళు. రేఖను కాలేజీలో చేర్పించాడు. బి.ఏ. పాసయి ఉద్యోగంలో చేరితే మగపిల్లల్ని దివించడానికి ఇబ్బంది ఉండదని ఆయ అభిప్రాయం. అందుకే రేఖను కాలేజీల చేర్పించాడు. పెద్ద కుర్రవాడు చేతికి అం వచ్చాక కూతురి పెళ్ళి చెయ్యాలనుకున్నాడు.

"రమేశ్ అంటే వాళ్ళ నాన్నకి చాలా ఇష్టం! ఒకే కొడుకు. అతను కా ాలంటే కొండమీది కోతినైనా తెచ్చి ఇస్తాడు అటువంటప్పుడు...." ఆ పై మాటలు మింగేసింది రేఖ.

శేషయ్య ఆలోచనలో పడ్డాడు.

ఆ రాత్రంతా ఆలోచించాడు.

తెల్లవారి ఆఫీసుకు వెళ్తూనే మేనేజింగ్ డైరెక్టర్ గోపాలరావు గదిలోకి వెళ్ళాడు.

శేషయ్య వళ్ళువంచి పనిచేస్తాడు. నమ్మకస్తుడు. అతనంటే గోపాలరావుకు గౌరవం వుంది.

"ఏమిటోయ్! పొద్దున్నే పిలవకుండా వచ్చావ్?" నవ్వుతూనే అడిగాడు గోపాలరావు.

శేషయ్య ఓ క్షణం తటపటాయించాడు.

"చెప్పు! ఏం కావాలి? కూర్చో!" అన్నాడు గోపాలరావు.

శేషయ్య కూర్చోలేదు. ఎప్పుడూ శేషయ్య గోపాలరావు ముందు కూర్చోలేదు.

"పరవాలేదు చెప్పు ఏమిటి"

"మీ అబ్బాయీ, మా అమ్మాయీ ఒకే కాలేజీలో చదువుతున్నారు." నీళ్ళు నములుతూ అన్నాడు శేషయ్య.

"అయితే!" అడగలేదు. శేషయ్య కళ్ళలోకి చూశాడు గోపాలరావు.

"వాళ్ళిద్దరూ ప్రేమించుకున్నారట. పెళ్ళి చేసుకుంటారట." గబగబా అనేశాడు శేషయ్య.

గోపాలరావు శేషయ్య ముఖంలోకి విస్మయంగా చూశాడు.

శేషయ్యకు భయంభయంగా వుంది.

"మీ అబ్బాయే ఈ విషయం మీ దగ్గిర కదిలించమని మా అమ్మాయి ద్వారా కబురు పంపించాడు." తన తప్పేం లేదు అన్నట్టు అన్నాడు శేషయ్య వణుకుతున్న కంఠంతో.

ఒకటి....రెండు ...మూడు నిముషాలు గడిచాయి.

శేషయ్య భయంగా గోపాలరావు ముఖంలోకి చూశాడు.

గోపాలరావు ముఖం గంభీరంగా వుంది.

"క్షమించండి! నేను తప్పుగా మాట్లాడితే...."

గోపాలరావు శేషయ్య ముఖంలోకి అదోలా చూశాడు.

"నాకు అభ్యంతరం లేదు." అన్నాడు






గోపాలరావు.

శేషయ్య కళ్ళు మెరిశాయి. మళ్ళీ అ
మానం వచ్చింది. గోపాలరావు నిజం
ఆ మాట అన్నాడా? లేక తనకు అలా విని
చిందా?

"కాని ఒక షరతు!"

శేషయ్య తలెత్తి చూశాడు.

"నువ్వు ఈ ఉద్యోగం మానెయ్యాలి."

శేషయ్య తృళ్ళిపడి గోపాలరావు ముఖ
లోకి చూశాడు.

గోపాలరావు ముఖంలో లోపం కన్పిం
లేదు. పెదవులమీద చిరునవ్వు తొణికి
లాడుతూ వుంది.

"సర్!" అన్నాడు బొంగురుపోయి
కంఠంతో.

"నా దగ్గిర పనిచేసే గుమాస్తా కూతుర్ని
కోడలు చేసుకుంటే ఈ ఆఫీసులో నాకే
గౌరవం వుంటుంది? నువ్వే ఆలోచించు!"

"నిజమే!" అనుకున్నాడు శేషయ
మనసులోనే.

"ఉద్యోగానికి ఇవాళే రాజీనామా ఇ
మంచిది. ఆ తర్వాత ముహూర్తాలు పెట్టించ
కోవచ్చు."

శేషయ్య కళ్లముందు ఆ గదిలోని ప్ర
వస్తువూ గిర్రున తిరిగినట్లయింది.

"ఏమిటి మాట్లాడవ్?" ఈసారి గోపాల
రావు కంఠం కొంచెం కటువుగా వుంది.

"క్షమించండి సర్! నేను చాలా తెలి
తక్కువగా మాట్లాడాను."

శేషయ్య గిర్రున తిరిగి బయటికి వస్తూ వుంటే గోపాలరావు జాలిగా చూస్తూ "పాపం! అమాయకుడు!" అనుకున్నాడు.

దాంతో సరికొత్తగా ప్రారంభం అయిన పాత ప్రేమ కథ ముందుకు నడవనని మొరాయించింది.

* * *

రమేశ్ కాలేజీలో రేఖను తప్పించుకొని తిరుగుతున్నాడు.

రేఖ కాలేజీ మానేసింది.

రేఖకు రమేశ్‌మీద కోపం వచ్చింది. ప్రేమ ద్వేషంగా మారింది. కసి పెరిగింది. రమేశ్‌ను తుమ్మచెట్టుకు కట్టేసి చింతబరికతో కొట్టాలనిపించింది. ఆ చంపా ఈ చంపా వాయించాలనిపించింది.

రేఖ ఒక గవర్నమెంటు ఆఫీసులో యల్.డి సీ.గా చేరింది.

రమేశ్‌ను మర్చిపోలేకుండా వుంది. అతన్ని నాలుగు తిట్టి ఆ చంపా ఈ చంపా వాయిస్తే గాని తనకు శాంతి లభించదు.

రేఖ ఊహల్లోనే రమేశ్‌ను ఎన్నోసార్లు చెప్పుతో కొట్టింది. అయినా కసి తీరలేదు.

నాలుగేళ్ళు గడిచిపోయాయి.

రేఖ జీవితంలో మార్పులేదు.

అట్టలు చిరిగిన వారపత్రికలా కన్పిస్తుంది ఆమె ఆ ఆఫీసులోవాళ్ళకు.

మంచి కథను చెత్తగా కాపీకొట్టి రాసిన కథలా నడుస్తుంది.

ఆమె కళ్ళల్లో కలలు లేవు. కసి వుంది.

ఆమె పెదవులు ద్వేషం కక్కుతూ కన్పిస్తాయి.

ఆమెను చూస్తుంటే లోకంమీద అలిగినట్టు కన్పిస్తుంది.

ఆమె మనసులోని మధువు ఇంకిపోయింది.

ఆమె హృదయంలో ఒకేఒక కోర్కె మిగిలిపోయింది. ఆ కోర్కె తీరే రోజు కోసమే ఎదురుచూస్తూవుంది.

రమేశ్ ఎప్పటికైనా కన్పించాలి. దగ్గరగా కన్పించాలి. కసికొద్దీ ఆ చంపా ఈ చంపా వాయించాలి. ఇదే ఆమె కోరిక.

ఆ రోజు రానే వచ్చింది.

ఆ రోజే కొత్త ఆఫీసరు వస్తున్నాడు.

కొత్త ఆఫీసర్ని చూసి రేఖ తెల్లబోయింది.

రమేశ్ ఆమెను గుర్తించనట్లే నటించాడు.

రేఖ రాత్రంతా ఆలోచిస్తూనేవుంది. తెల్లవారి అతని ఆఫీసు గదిలోకి వెళ్ళి, చెప్పుతో నాలుగు బాది, ముఖంమీద ఊసి బయటికి వచ్చెయ్యాలని నిర్ణయించుకుంది.

ఆఫీసుకు వచ్చింది. ఎప్పటిలా పనిచేసి ఇంటికి తిరిగివచ్చింది.

రేఖ రోజూ ఆఫీసుకు బయలుదేరుతూ "ఏమైనా సరే! ఇవ్వాళ వాడి చెంపలు వాయించి, బయటికి వచ్చెయ్యాలి. భయం ఎందుకు? ఎంత ఎరగనట్టు నటిస్తున్నాడో!" అనుకుంటూనే వుంది.

రెండేళ్ళ క్రితమే రేఖ తండ్రి గుండె పోటుతో చనిపోయాడు. రేఖే కుటుంబాన్ని పోషిస్తుంది.

తీరా ఆఫీసుకు వచ్చాక బాధ్యతలు గుర్తొచ్చి అతి శ్రద్ధగా తన పనిచేసి బయటపడుతుంది.

రెండేళ్లు గడిచిపోయాయి.

రమేశ్‌కు ట్రాన్స్‌ఫర్ అయి వెళ్ళిపోయాడు.

సంవత్సరం గడిచింది.

రోజూ రేఖకు రమేశ్ కన్పిస్తూనేవున్నాడు. అతన్ని ఆఫీసరుగా చూస్తూనేవుంది. అతను ఒక్క రోజూ ఆమెను గుర్తించినట్టు కన్పించలేదు.

ఆమె మనసులోని కోర్కె అలాగే వుండిపోయింది.

రమేశ్‌కు ట్రాన్స్‌ఫర్ అయింది.

వెళ్తూవెళ్తూ రేఖకు ప్రమోషన్ ఆర్డర్సు వేసి వెళ్ళిపోయాడు.

ఎస్టాబ్లిష్‌మెంటు సెక్షన్ సూపరింటెండెంటు ఆర్డర్సు అందించాడు. ఆర్డరు చూసి రేఖ పళ్ళ కొరుక్కుంది.

చింపిపారెయ్యాలనిపించింది. తనకే ప్రమోషన్ అక్కర్లేదని రాసివ్వాలనుకుంది.

ఆర్డర్సు భద్రంగా పర్సులో పెట్టుకుని కొత్త సీటులోకి వెళ్ళి కూర్చుంది.

ఆఫీసులో అందరికీ కాఫీలు తెప్పించింది.

చిరునవ్వుతో అందరి అభినందనల్నీ స్వీకరించింది.

ఇంటికి తిరిగివస్తూనే గదిలోకి వెళ్ళి ఛల్లున తలుపులు మూసింది రేఖ.

మంచంమీద బోర్లాపడి భోరున ఏడ్చింది.

* * *

ఈ కథ సుఖాంతమో, దుఃఖాంతమో మీరే చెప్పాలి.

అసలు ఇది ప్రేమ కథో కాదో కూడా మీరే చెప్పాలి. ★